# అసమానతలు తొలగించి.. జీవన ప్రమాణాలు సాధించి

### భారత ఆర్థిక ప్రణాళికలు-లక్ష్యాలు

- భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లోని 39వ అధికరణ ప్రకారం..

1. సమాజ వనరులు ప్రజలందరి మధ్య సమానంగా పంపిణీ జరగాలి.
2. సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతం కారాదు.
3. స్త్రీ, పురుషులు సమాన జీవన ప్రమాణం పొందేటట్లు చూడాలి.

**39వ అధికరణాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఆర్థిక ప్రణాళికల లక్ష్యాలను కింది విధంగా పేర్కొన్నారు.**

ఎ. సమానత్వం, సాంఘిక న్యాయంతో కూడిన సామ్యవాద తరహా సమ సమాజాన్ని ఏర్పాటు చేయాలి.
బి. వస్తు సేవల ఉత్పత్తిని గరిష్ఠ స్థాయికి పెంచడం ద్వారా జాతీయాదాయం, తలసరి ఆదాయాలను పెంచాలి.
సి. సంపూర్ణ ఉద్యోగితను సాధించాలి.
డి. సంపద కేంద్రీకృతం కాకుండా చూడాలి.
ఇ. ఆదాయ అసమానతలు తొలగించాలి.

**పై లక్ష్యాలను రెండు రకాలుగా వర్గీకరించవచ్చు.**

1. ఆర్థిక లక్ష్యాలు
2. సాంఘిక లక్ష్యాలు

**ఆర్థిక లక్ష్యాలు**

**వీటిని రెండు రకాలుగా అధ్యయనం చేయవచ్చు**

**ఎ. సత్వర ఆర్థిక వృద్ధిని సాధించడం:** వస్తు సేవల ఉత్పత్తిని పెంచి, తద్వారా జాతీయాదాయం, తలసరి ఆదాయాలను పెంచడం ద్వారా ఆర్థిక వృద్ధిని సాధించవచ్చు. ఇందుకోసం వ్యవసాయం, పరిశ్రమలు, సేవా రంగాల్లో ఉత్పత్తిని పెంచాలి.

- ఆర్థిక వృద్ధిని పెంచడం ద్వారా తలసరి ఆదాయం పెరిగి, పేదరికం, అసమానతలు వాటంతటవే తగ్గుతాయని భావించారు.
- వాస్తవంగా జాతీయాదాయం, తలసరి ఆదాయాలు పెరిగినప్పటికీ పేదరికం, నిరుద్యోగం తగ్గలేదు.
- ఫలితంగా 4వ ప్రణాళిక నుంచి (1970 దశకం నుంచి) గరీబీ హటావో, న్యాయంతో కూడిన వృద్ధి వంటి నినాదాలు ప్రాచుర్యంలోకి తెచ్చారు. 1970 అనంతరం ఆర్థిక వృద్ధి రేటుతో పాటు ప్రజల జీవన ప్రమాణస్థాయి పెరుగుదల వైపు మరలడం జరిగింది.





**బి. ఉపాధి అవకాశాలు పెంచడం లేదా నిరుద్యోగ నిర్మూలన**

- పెట్టుబడులు పెంచితే, మూలధనం పెరిగి ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెప్పే మూలధన సాంద్రత ఉత్పత్తి పద్ధతులు మొదట అవలంబించారు.
- 1977తో ఏర్పడిన జనతా ప్రభుత్వం ఆర్థికవృద్ధికి, ఉపాధి అవకాశాల పెరుగుదలకు మధ్య అంతరాన్ని గుర్తించి 'శ్రమ సాంద్ర ఉత్పత్తి పద్ధతుల'ను ప్రారంభించింది.
- 6వ ప్రణాళికలో నిరుద్యోగ నిర్మూలన ప్రధాన అంశంగా పేర్కొన్నారు.
- 6వ ప్రణాళిక నుంచి అనేక నిరుద్యోగ పథకాలు, కార్యక్రమాలు అమలు చేశారు.
- NSSO ప్రకటించే PLFS (2018-19) ప్రకారం భారతదేశ నిరుద్యోగుల రేటు 5.8 శాతంగా ఉంది. ఆర్థిక సంస్కరణల తర్వాత నిరుద్యోగం పెరుగుతుంది.
- ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ (ఐఎల్‌వో) ప్రకారం 2017 చివరి నాటికి దేశ నిరుద్యోగిత జనాభా ప్రపంచ నిరుద్యోగ జనాభాలో 9.76 శాతంగా ఉంది. అంటే ఇండియా సాధించిన వృద్ధిని "Jobless Growth"గా భావిస్తున్నారు.

**సామాజిక లక్ష్యాలు**

**ఎ. ఆదాయ అసమానతలు తగ్గించడం:** ఈ లక్ష్యం కోసం 1950 దశకం నుంచి దేశవ్యాప్తంగా భూ సంస్కరణలు అమలు చేశారు.

- ఇందులో భాగంగా భూస్వామ్య వ్యవస్థను రద్దు చేసి, కమతాలపై గరిష్ఠ పరిమితులు విధించి, మిగులు భూమిని భూమిలేని పేదలకు పంచారు. ప్రాంతీయ, సామాజిక అసమానతలను రూపుమాపడం కోసం ప్రభుత్వం అనేక చర్యలు అమలు చేసినప్పటికీ అనుకున్న లక్ష్యం సాధించలేదు.

**బి. సామ్యవాద సమాజాన్ని స్థాపించడం:** సంపద కొద్దిమంది చేతిలో కేంద్రీకృతం కాకుండా చూడటం కోసం 1950-70 మధ్యలో 'Socialistic Pattern of Society' స్థాపన లక్ష్యంగా పెట్టుకున్నారు.

- 4వ ప్రణాళికలో 'సాంఘిక, ఆర్థిక ప్రజాస్వామ్యం' స్థాపన లక్ష్యంగా పెట్టుకున్నారు.
- 1991 వరకు ఒక వైపు ప్రైవేటు సంస్థలను జాతీయం చేస్తూనే మరోవైపు మెజారిటీ సమాజానికి ఆరోగ్యం, విద్య, మంచినీరు, ఉపాధి అవకాశాలు కల్పించే ప్రయత్నం జరిగింది. 1991లో ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మార్కెట్ శక్తులకు ప్రాధాన్యం పెంచడం వల్ల సామాజిక లక్ష్యాలు విస్మరించబడ్డాయి.

**సి. పేదరిక నిర్మూలన:** 1951 నుంచి 1970 దశకం వరకు ట్రికిల్ డౌన్ సిద్ధాంతం పని చేస్తుందని ప్రణాళికా వేత్తలు భావించారు. అయితే ఆర్థిక వృద్ధి జరిగింది కానీ పేదరికం అనుకున్న స్థాయిలో తగ్గలేదు. అందుచేత 1970 నుంచి కొన్ని పేదరిక నిర్మూలన పథకాలను అమలు పరుస్తూ వచ్చారు. అయినప్పటికీ NSSO వారు 68వ రౌండ్ (2011-12) ప్రకారం దేశంలో 21.9 శాతం పేదరికం ఉందని పేర్కొన్నారు.

**డి. సమ్మిళిత, సుస్థిర వృద్ధి:** 11వ ప్రణాళికలో మొదటిసారి సమ్మిళిత వృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. పేదరిక నిర్మూలన, ఉపాధి కల్పన, విద్య, ఆరోగ్యం, మహిళా సాధికారత, సాంఘిక సంక్షేమం, సాంఘిక సమ్మిళితం, విత్త సమ్మిళితం మొదలైనవి దీనిలో భాగం. సమాజంలో వ్యవసాయ కూలీలు, ఉపాంత రైతులు, షెడ్యూల్డు తెగలు, ఇతర వెనుకబడిన వారు సాంఘిక, విత్త సమ్మిళితంలో భాగస్వాములు కావాలి.

- 12వ ప్రణాళికలో సమ్మిళిత, సుస్థిరాభివృద్ధికి ప్రాధాన్యం ఇచ్చారు. ఈ ప్రణాళికలో పేదరికాన్ని తగ్గించడం, బలహీన వర్గాల వారిలో సమానత్వాన్ని సాధించడం, ప్రాంతీయ ఆదాయ అసమానతలు తగ్గించడం, సాధికారతను సాధించడం మొదలగు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. సుస్థిరాభివృద్ధి అనే ప్రాధాన్యతలు తొలిసారి 12వ ప్రణాళికలో ఉపయోగించారు.

### ప్రణాళిక లక్ష్యాలు-సమీక్ష

- ఆర్థిక లక్ష్యాల్లో పరస్పరం సంఘర్షణ కలదు.
- మొదట మూలధన సాంద్ర పద్ధతులను ఉపయోగించి సత్వర ఆర్థిక వృద్ధిని సాధించవచ్చని భావించారు. కానీ శ్రమ సాంద్ర పద్ధతులు మరుగున పడి నిరుద్యోగం పెరిగింది. 1 నుంచి 5వ ప్రణాళిక వరకు ఇండియాలో ఇది స్పష్టంగా కనపడింది. సత్వర వృద్ధిని సాధించడం కోసం 1991 నుంచి ప్రైవేటు రంగానికి అధిక ప్రాధాన్యతనివ్వగా అసమానతలు పెరిగాయి.
- 6వ ప్రణాళిక నుంచి నిరుద్యోగ నిర్మూలనపై అనేక పథకాలు, కార్యక్రమాలు అమలు చేశారు.
- సామాజిక లక్ష్యాలు ఆదాయ పంపిణీ, సామ్యవాద సమాజ స్థాపనకు సంబంధించినవి. కానీ ఈ రెండు కూడా ఒకదానికొకటి వైరుధ్యం కలిగి ఉన్నాయి.
- అధిక పెట్టుబడుల ద్వారా మూలధన సాంద్రత పద్ధతిని ఉపయోగించి, సత్వర వృద్ధిని సాధించినప్పటికీ ఆర్థిక శక్తి కొద్ది మంది వద్ద కేంద్రీకరించబడి ఆదాయ అసమానతలు పెరిగాయి. సమ్మిళిత వృద్ధి సాధ్యం కాలేదు.

### పంచవర్ష ప్రణాళికలు- విజయాలు

- 1951 నుంచి 2017 వరకు ఇండియాలో 12 పంచవర్ష ప్రణాళికలు, 5 వార్షిక ప్రణాళికలు, 2 సంవత్సరాల కాల పరిమితి వరకు నిరంతర ప్రణాళికలు అమలయ్యాయి. వీటి అమలు ద్వారా సాధించిన విజయాలు ఇలా ఉన్నాయి..

**1. జాతీయాదాయం, తలసరి ఆదాయాల పెరుగుదల**

- 1951 నుంచి 1980 వరకు జాతీయాదాయం సగటు వృద్ధిరేటు 3.5 శాతం, తలసరి ఆదాయం సగటు వృద్ధిరేటు 1.4 శాతంగా నమోదయ్యాయి. వీటిని ప్రొఫెసర్ రాజ్‌కృష్ణ 'హిందూ వృద్ధి రేటు'గా పేర్కొన్నారు.
- 1980 అనంతరం జాతీయ, తలసరి ఆదాయాలు సగటున 5.9 శాతం, 3.4 శాతం వృద్ధి రేటును సాధించి హిందూ వృద్ధి రేటును అధిగమించాయి. 2018 నాటికి దేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో 5వ స్థానంలో నిలిచింది.

**2. వ్యవసాయ రంగం అభివృద్ధి సాధించింది**

- ప్రణాళికల కాలంలో వ్యవసాయ రంగం అనుకున్న విధంగా వృద్ధి సాధించింది.
- 1960వ దశకంలో ఐఏడీపీ (1960-61), ఐఏ ఏఈ (1964-65), హరిత విప్లవం (1966) తో పాటు అనేక వ్యవసాయ రంగ సంబంధిత పథకాలు, కార్యక్రమాలు అమలయ్యాయి.
- ఫలితంగా నీటిపారుదల సౌకర్యాలు గల భూ విస్తీర్ణం, ఎరువుల వినియోగం, ఆహార ధాన్యాల ఉత్పత్తిలో గణనీయమైన పెరుగుదల సాధ్యమైంది.
- 2006లో ప్రకటించిన 2వ హరిత విప్లవం ద్వారా సేంద్రీయ సాగు పద్ధతులు కూడా ప్రోత్సహిస్తున్నారు.
- ఫలితంగా ఆహార ధాన్యాల దిగుమతి దేశం నుంచి ఎగుమతులు చేసే దేశంగా ఇండియా అవతరించింది.

**3. పారిశ్రామిక రంగ అభివృద్ధి**

- 2వ పంచవర్ష ప్రణాళికలో పీసీ మహలనోబిస్ ప్రతిపాదించిన '4-రంగాల నమూనా' ఆధారంగా భారీ, మౌలిక పరిశ్రమల స్థాపన ప్రారంభమైంది. మొదటి మూడు ప్రణాళికల్లో పారిశ్రామిక రంగం వరుసగా 5, 7, 7.2, 9.0 శాతం వృద్ధి రేట్లను సాధించింది.
- పెరిగిన దేశ జనాభాకు అవసరమైన నిత్యావసర వినియోగ వస్తువుల ఉత్పత్తి సాధించబడింది.
- భారీ, మౌలిక పరిశ్రమల్లో వైవిధ్యం సాధించడమే గాకుండా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు కూడా తగినంత ప్రోత్సాహం అందించారు. కానీ 1965-1980 మధ్యలో పారిశ్రామిక వృద్ధి మందగించింది. 1980 నుంచి తిరిగి పుంజుకుంది.

**4. ఆర్థిక అవస్థాపన సౌకర్యాల అభివృద్ధి**

- రవాణా, సమాచార రంగంలో 2వ, 3వ, 9వ ప్రణాళికల్లో అత్యధిక కేటాయింపులు జరిగాయి. ఫలితంగా ఈ రంగంలో గణనీయమైన పురోభివృద్ధిని సాధించగలిగాం.
- 6వ, 7వ, 8వ పంచవర్ష ప్రణాళికల్లో శక్తిపైన అత్యధిక కేటాయింపులు చేయడం వల్ల విద్యుత్ ఉత్పత్తిలో, వినియోగంలో వృద్ధి సాధ్యమైంది.
- ఒకటో ప్రణాళికలో అనేక భారీ నీటి పారుదల ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు.
- బ్యాంకింగ్ సదుపాయాలు, మూలధన మార్కెట్ సదుపాయాలు, ఇన్సూరెన్స్ రంగం వంటి అంశాలు ఊహించని స్థాయిలో విస్తరించాయి.

**5. సాంఘిక అవస్థాపన సౌకర్యాల విస్తరింపు**

- 8వ ప్రణాళికలో 'విలువైన మానవ వనరుల అభివృద్ధి' లక్ష్యంగా ప్రాధాన్యతలు రూపొందించారు.
- విద్యా రంగ అభివృద్ధి కోసం ఎండీఎం (1995), ఎస్ఎస్ఏ (2001), ఆర్ఎంఎస్ఏ (2009), ఆర్‌యూఎస్ఏ (2013) మొదలగు కార్యక్రమాలు ప్రారంభించారు.
- ఆరోగ్య రంగాన్ని విస్తరించడం కోసం జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్-2005, పట్టణ ఆరోగ్య మిషన్-2013, జాతీయ ఆరోగ్య మిషన్-2013 మొదలగు వాటిని ప్రారంభించారు.
- 10వ, 11వ, 12వ ప్రణాళికల్లో అత్యధిక కేటాయింపులు సామాజిక సేవల కోసం చేయబడ్డాయి.
- ఫలితంగా విద్య, వైద్యం, మంచినీటి వసతి కల్పన వంటి రంగాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధ్యమైంది.

**6. ఎగుమతులు, దిగుమతుల్లో వైవిధ్యం**

- ఎగుమతుల ప్రోత్సాహం-దిగుమతుల ప్రతిస్థాపన నినాదంతో విదేశీ వర్తకం ప్రారంభమైంది.
- ఫలితంగా మొదట ముడిసరుకులను ఎగుమతి చేసే స్థాయి నుంచి నేడు మూలధన, ఇంజినీరింగ్ వస్తువులను కూడా ఎగుమతి చేయగలుగుతున్నాం.
- ప్రారంభంలో వినియోగ వస్తువును కూడా దిగుమతి చేసుకునే స్థాయి నుంచి వాటిని మనమే తయారు చేసుకునే స్థాయికి చేరుకున్నాం.

**7. పొదుపులు, పెట్టుబడుల పెరుగుదల**

- ఇండియాలో 1950-51లో పొదుపులు, పెట్టుబడులు జీడీపీలో వరుసగా 9%, 9% లోపు ఉండేవి.
- 2010-11 నాటికి పొదుపులు 34 శాతం, పెట్టుబడులు 36.8 శాతంగా నమోదయ్యాయి.
- 2015-16లో జీడీపీ పొదుపులు 31.1 శాతం, పెట్టుబడులు 32.1 శాతంగా నమోదయ్యాయి.
- 2018-19లో జీడీపీ పొదుపులు 30.1 శాతం, పెట్టుబడులు 32.2 శాతంగా నమోదయ్యాయి.

**8. ప్రజల జీవన ప్రమాణ స్థాయి పెంపు**

- ప్రజల సగటు జీవితకాలం పెరిగింది.
- జననాల రేటు, మరణాల రేటులో మార్పు వచ్చింది.
- ఐఎంఆర్, ఎంఎంఆర్, టీఎఫ్ఆర్ లలో గణనీయమైన పురోభివృద్ధిని సాధించాం.

**జీనియస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో**

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐటీబీపీలో...

**ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీస్ ఫోర్స్ (ఐటీబీపీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 526
- **పోస్టులు:** సబ్ ఇన్‌స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్
- **విభాగాలు:** టెలికమ్యూనికేషన్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 14
- **వెబ్‌సైట్:** https://recruitment.itbpolice.nic.in

### బెల్‌లో...

**ఘజియాబాద్‌లోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 77
- **పోస్టులు:** ట్రెయినీ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్
- **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్, సీఎస్ఈ, మెకానికల్, ఎలక్ట్రికల్
- **అర్హతలు,** ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 9
- **వెబ్‌సైట్:** https://bel-india.in

### ఐటీఐ లిమిటెడ్‌లో...

**బెంగళూరులోని ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఐటీఐ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- **మొత్తం ఖాళీలు:** 50
- **పోస్టులు:** యంగ్ ప్రొఫెషనల్
- **విభాగాలు:** రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్, డేటా సెంటర్, సివిల్, హెచ్ఆర్, మార్కెటింగ్, ఫైనాన్స్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 18
- **వెబ్‌సైట్:** https://www.itiltd.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- గ్రూప్స్ : కరెంట్ అఫైర్స్, చరిత్ర బిట్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# కలకత్తా ప్రధాన కేంద్రంగా 'ఐఎస్‌సీఏ'ను ఎవరు ప్రారంభించారు?





గ్రూప్స్ ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ

### డిజిటల్ ఇండియా

1. గ్రామీణ ప్రాంతాలను అధిక వేగవంతమైన అంతర్జాలం ఆధారంగా అనుసంధానించేందుకు ఉద్దేశించిన డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించింది?
   ఎ) 2015, జూలై 5
   బి) 2015, జూలై 4
   సి) 2015, జూలై 2
   డి) 2015, జూలై 1
2. కింది వాటిలో దేని ద్వారా సార్వత్రికంగా వినియోగించుకొనేలా డిజిటల్ వనరులు అభివృద్ధి చేస్తున్నారు?
   ఎ) డిజిటల్ మౌలిక వసతులను కల్పించడం
   బి) ప్రభుత్వ సేవలను డిజిటల్ మాధ్యమంగా అందించడం
   సి) ఎ, బి
   డి) డిజిటల్ అక్షరాస్యతను కల్పించడం
3. డిజిటల్ ఇండియాలో భాగంగా గుర్తించిన మూలస్తంభాల సంఖ్య?
   ఎ) 3　బి) 5
   సి) 9　డి) 11
4. 'అన్ని గ్రామీణ ప్రాంతాలకు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం' కింద అనుసంధానించే గ్రామ పంచాయతీలు?
   ఎ) 1,25,000　బి) 2,50,000
   సి) 2,00,000　డి) 1,00,000
5. అన్ని గ్రామ పంచాయతీలకు బ్రాడ్‌బ్యాండ్ సౌకర్యం కల్పనలో భాగంగా నోడల్ ఏజెన్సీగా పనిచేస్తున్నది?
   ఎ) Department of Technology
   బి) Department of Science
   సి) Department of Telecommunications
   డి) National Optic Fibre Network
6. ప్రభుత్వ, వ్యాపార సేవలు అందించడానికి ప్రతి గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన బహుళ ప్రయోజనాలు కలిగిన కేంద్రాలు?
   ఎ) National Knowledge Network
   బి) Common Service Centres
   సి) Government User Network
   డి) Digital Locker
7. గ్రామ పంచాయతీల్లోని ఉమ్మడి సేవా కేంద్రాల ఏర్పాటుకు నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుంది?
   ఎ) Depatment of Posts
   బి) Department of Panchayath Raj
   సి) Diety
   డి) Department of Telecommunications
8. డిజిటల్ ఇండియా వారోత్సవాలు ఎప్పుడు ప్రారంభమయ్యాయి?
   ఎ) 2015, జూలై 1
   బి) 2015, జూలై 7
   సి) 2015, జూలై 4
   డి) 2015, జూలై 2
9. ఎలక్ట్రానిక్ మాధ్యమంగా సేవలను అందించడంలో అతిముఖ్యమైన మూల స్తంభంగా భావించేది?
   ఎ) e-Governance
   బి) e-Kranti
   సి) Broadband Highway
   డి) ఉమ్మడి సేవా కేంద్రాలు
10. డిజిటల్ ఇండియాకు మద్దతుగా గూగుల్ సంస్థ దేశవ్యాప్తంగా ఎన్ని రైల్వేస్టేషన్లకు బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీని అందిస్తుంది?
   ఎ) 200　బి) 300
   సి) 400　డి) 500
11. కింది వాటిలో డిజిటల్ ఇండియాలో ప్రధాన భాగాలుగా ఉన్న వాటిని గుర్తించండి.
   1- డిజిటల్ మౌలిక వసతుల కల్పన
   2- గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ బ్రాడ్ బ్యాండ్
   3-డిజిటల్ మాధ్యమంగా సేవల బట్వాడా
   4-డిజిటల్ అక్షరాస్యత
   ఎ) 1, 2, 3　బి) 1, 3, 4
   సి) 2, 3, 4　డి) 1, 2, 4
12. e-Kranti మూల సూత్రాలను గుర్తించండి.
   1. పరివర్తన కాని, తర్జుమా కానీ కాదు
   2. వ్యక్తిగత సేవలకు బదులుగా ఉమ్మడి సమీకృత సేవలు
   3. భద్రత, ఎలక్ట్రానిక్ సమాచార పరిరక్షణ
   4. భాషల స్థానికీకరణ
   ఎ) 1, 2, 3　బి) 1, 3, 4
   సి) 2, 3, 4　డి) 1, 2, 3, 4
13. e-Krantiకి సంబంధించి సరైన వాటిని గుర్తించండి.
   1. దీన్ని 2015, మార్చి 25న ఆమోదించారు
   2. దీనిలో భాగంగా 44 మిషన్ మోడ్ ప్రాజెక్టులను ప్రారంభించారు
   3. 13 కేంద్రస్థాయి, 17 రాష్ట్రస్థాయి, 14 సమీకృత మిషన్ మోడ్ ప్రాజెక్టులను గుర్తించడం జరిగింది
   ఎ) 1, 2　బి) 1, 3
   సి) 2, 3　డి) 1, 2, 3
14. కింది వాటిలో డిజిటల్ ఇండియాలో భాగంగా చేపట్టిన కార్యక్రమాలు?
   1. డిజీ లాకర్
   2. attendance.gov.in
   3. సామాజిక మాధ్యమాలు, ఆన్‌లైన్ మెసేజింగ్ సర్వీస్‌లు
   4. స్వచ్ఛ భారత్ మిషన్ మొబైల్ యాప్
   ఎ) 1, 2, 4　బి) 2, 3, 4
   సి) 1, 2, 3　డి) 2, 3, 4
15. డిజీలాకర్ దృష్ట్యా కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.
   1. డిజీలాకర్ ద్వారా వ్యక్తిగత డాక్యుమెంట్లను డిజిటల్ రూపంలో భద్రపరుచుకోవచ్చు
   2. డిజీలాకర్ ద్వారా, ఆధార్ ద్వారా ప్రామాణీకరించిన సేవలను ఇది ఉపయోగించుకుంటుంది
   3. వీటిలో భద్రపరుచుకోవాల్సిన సర్టిఫికేట్ల గరిష్ఠ పరిమాణం 50 MB
   ఎ) 1, 3　బి) 2, 3
   సి) 1, 2　డి) 1, 2, 3
16. ప్రభుత్వపాలనలో చర్చల వంటి వాటిలో ద్వారా దేశ ప్రజల అభిప్రాయాలు, సూచనలు, సలహాలు అందుకొనే వేదిక?
   ఎ) డిజీ లాకర్　బి) mygov.in
   సి) స్వచ్ఛ భారత్ మిషన్ మొబైల్ యాప్
   డి) attendance.gov.in

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.డి | 2.డి | 3.సి | 4.బి |
| 5.సి | 6.బి | 7.సి | 8.ఎ |
| 9.బి | 10.డి | 11.బి | 12.డి |
| 13.డి | 14.ఎ | 15.సి | 16.బి |

### భారత సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్

1. దేశ ప్రధాన శాస్త్రీయ సంస్థ 'ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్'ను ఏ సంవత్సరంలో ప్రారంభించారు?
   ఎ) 1900　బి) 1910
   సి) 1914　డి) 1904
2. కలకత్తా ప్రధాన కేంద్రంగా ISCAను ప్రారంభించింది?
   ఎ) ప్రొ. జె ఎల్ సైమన్ సన్
   బి) ప్రొ. పి ఎస్ మెక్‌మోహన్
   సి) ఎ, బి
   డి) జవహర్ లాల్ నెహ్రూ
3. 2018 జనవరి 3 నుంచి 7 వరకు జరిగిన ISCA 105వ సమావేశాలు తొలుత ఎక్కడ ప్రారంభించాలని అనుకొన్నది?
   ఎ) తిరుపతి　బి) హైదరాబాద్
   సి) విశాఖపట్నం　డి) వరంగల్
4. 104వ ISCA సమావేశాలకు అధ్యక్షత వహించింది?
   ఎ) అశోక్ కుమార్ సక్సేనా
   బి) డి. నారాయణ రావు
   సి) సర్జేరావు బి. నిమ్సే
   డి) మన్మోహన్ సింగ్
5. 104వ ఐసీఎస్ఏ సమావేశాల ఇతివృత్తం?
   ఎ) మానవాభివృద్ధికి శాస్త్ర సాంకేతికత
   బి) స్వదేశీ పరిజ్ఞానాభివృద్ధికి శాస్త్ర సాంకేతికత
   సి) దేశాభివృద్ధికి శాస్త్ర సాంకేతికత
   డి) సమగ్ర అభివృద్ధికి శాస్త్ర సాంకేతికత పరికల్పనలు
6. ఐఎస్‌సీఏ సమావేశాలకు అధ్యక్షత వహించిన మొదటి మహిళ?
   ఎ) అసిమా ఛటర్జీ　బి) అర్చనా శర్మ
   సి) గీతాబాలి　డి) అంజనా శర్మ
7. డా. మన్మోహన్ సింగ్ అధ్యక్షత వహించిన ఐఎస్‌సీఏ శతాబ్ది సమావేశాల ఇతివృత్తం?
   ఎ) మానవాభివృద్ధికి శాస్త్ర సాంకేతికత
   బి) దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో శాస్త్రీయ విజ్ఞానం
   సి) సమగ్ర నవకల్పనలకు శాస్త్ర సాంకేతికత - మహిళల పాత్ర
   డి) జాతీయాభివృద్ధికి శాస్త్రసాంకేతికత
8. హైదరాబాద్‌లో నిర్వహించిన మొదటి ఐఎస్‌సీఏ సమావేశాలకు అధ్యక్షత వహించింది?
   ఎ) టీ ఎస్ వెంకట రమణ
   బి) బీర్బల్ సాహ్నీ
   సి) ఎస్ ఎన్ బోస్
   డి) జే సీ ఘోష్
9. ఐఎస్‌సీఏ ప్లాటినం జూబ్లీ సమావేశాలకు అధ్యక్షత వహించింది?
   ఎ) డా. ఎస్ భగవంతం
   బి) ప్రొ. సీ ఎన్ ఆర్ రావు
   సి) ప్రొ. డీ ఎస్ కొఠారి
   డి) ఏ పీ మిత్ర
10. ఏ సమావేశాల నుంచి ఐఎస్‌సీఏలో విదేశీ శాస్త్రవేత్తలకూ భాగస్వామ్యం కల్పిస్తున్నారు?
   ఎ) గోల్డెన్ జూబ్లీ సమావేశాలు
   బి) ప్లాటినం జూబ్లీ సమావేశాలు
   సి) సిల్వర్ జూబ్లీ సమావేశాలు
   డి) డైమండ్ జూబ్లీ సమావేశాలు
11. జతపరచండి.
   ఎ. సిల్వర్ జూబ్లీ　1. 1938
   బి. గోల్డెన్ జూబ్లీ　2. 1988
   సి. డైమండ్ జూబ్లీ　3. 1973
   డి. ప్లాటినం జూబ్లీ　4. 1963
   ఎ) ఎ-1, బి-4, సి-3, డి-2
   బి) ఎ-1, బి-3, సి-4, డి-2
   సి) ఎ-1, బి-4, సి-2, డి-3
   డి) ఎ-1, బి-3, సి-2, డి-4
12. కింద పేర్కొన్న ISCA సమావేశాలను అవి నిర్వహించిన నగరాలతో జతపరచండి.
   ఎ. 105వ సమావేశం　1. తిరుపతి
   బి. 104వ సమావేశం　2. హైదరాబాద్
   సి. 103వ సమావేశం　3. ముంబై
   డి. 102వ సమావేశం　4. మైసూర్
   ఎ) ఎ-2, బి-1, సి-3, డి-4
   బి) ఎ-2, బి-1, సి-4, డి-3
   సి) ఎ-2, బి-3, సి-1, డి-4
   డి) ఎ-2, బి-4, సి-3, డి-1
13. ISCA శతాబ్ది ఉత్సవాలకు సంబంధించి సరైన వాటిని గుర్తించండి.
   1. వీటిని 2013లో జనవరి 3 నుంచి 7 వరకు నిర్వహించారు
   2. ఈ సమావేశాల ఇతివృత్తం 'దేశ భవిష్యత్‌ను తీర్చిదిద్దడంలో శాస్త్రీయ విజ్ఞానం'
   3. వీటిని యూనివర్సిటీ ఆఫ్ కలకత్తాలో నిర్వహించారు
   ఎ) 1, 2　బి) 1, 3
   సి) 2, 3　డి) 1, 2, 3
14. ISCA స్వర్ణోత్సవాల సందర్భంగా వెలువరించిన ప్రచురణలను గుర్తించండి.
   1. దశాబ్దపు ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్
   2. భారత్‌లో 50 సంవత్సరాల శాస్త్రీయ విజ్ఞానం
   3. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ సంక్షిప్త చరిత్ర
   ఎ) 1, 2, 3　బి) 1, 3
   సి) 2, 3　డి) 1, 2
15. కింది వాటిలో సరైన వాటిని గుర్తించండి.
   1. 1914లో Asiatic Society (కలకత్తా)లో ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోసియేషన్ మొదటి సమావేశాలు నిర్వహించాయి
   2. జస్టిస్ అశుతోష్ ముఖర్జీ దీనికి అధ్యక్షత వహించారు
   3. ఈ సమావేశాల సందర్భంగా మొత్తం 35 శాస్త్రీయ పత్రాలు సమర్పించారు
   ఎ) 1, 2, 3　బి) 1, 2
   సి) 2, 3　డి) 1, 3

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 1.సి | 2.సి | 3.బి | 4.బి |
| 5.సి | 6.ఎ | 7.బి | 8.ఎ |
| 9.బి | 10.సి | 11.ఎ | 12.బి |
| 13.డి | 14.సి | 15.ఎ | |

**తెలుగు అకాడమీ సౌజన్యంతో**